# బోస్టన్ మీట్ - by సుమన గరికిపాటి

Back Home

"కబుర్లు" సైట్ లో రచనలు చేసిన రచయితలు సుమన గరికిపాటి, సతీష్ నూకల, RING, ఉమ ఏలూరి, బాటసారి (tEasy), "కబుర్లు రచ్చబండ" డిస్కషన్ బోర్డ్ మోడరేటర్ Maximus, రచ్చబండ లో సభ్యులు Ilayaraja_fan, Boo, మనకి "అంజి" చిత్రం వాల్ పేపర్లు అందించిన Just4Fun అంతా కలిసి ఫిబ్రవరి నెలలో బోస్టన్ లో కలిసారు. వర్చ్యువల్ వరల్డ్ లో ఎంతో పరిచయం వున్న వారిలా ఆత్మీయంగా మెలిగే ఈ సభ్యులు ముఖాముఖి కలిస్తే అదొక తీయని అనుభూతి అవుతుంది. "ఆ రెండు రోజులూ రెండు నిమిషాల్లా గడిచిపోయాయి" అంటూ సుమన గరికిపాటి తమ "బోస్టన్ మీట్" గురించి రాస్తున్న విశేషాలు!

ఎంతో ఆశక్తి గా ఎదురు చూసిన బోస్టన్ మీట్, ఎంతో ఉల్లాసంగా జరిగింది. ఆ రెండు రోజులూ అచ్చు పెళ్ళి వారి ఇల్లు లా కళకళలాడింది మా ఇల్లు ఒక్క క్షణం కూడా మిస్ కాకుండా, ఎంతో చక్కగా కాలక్షేపం చేసాం. ఎన్నో కామెడీ ఆఫ్ ఎర్రర్స్! మన MM (సతీష్ నూకల) ఒక రేంజ్ లో అందరినీ ఖంగారు పెట్టారు.

శుక్రవారం రాత్రి Maximus రాక తో మొదలయ్యింది సందడి. MM పాపం లేబ్ నుంచి ఇంటికి వెళ్ళి గిన్నెలు తీసుకుని, భోంచేయ్యకుండా వచ్చారు. నేను తినేసి వస్తారనుకుని వంట చెయ్యలేదు! ఇంక మొదలు గోల! వెంటనే "సల్మాన్స్" కి ఫోన్ చేసి ఫిర్యాదు చేసేసారు నేను తనకి కిరీటం పెట్టానని.

మగ-gents తమని తాము "సల్మాన్" అని పిలుచుకుంటారు మన రచ్చబండ మీద! అంటే, రాజ్ కుమార్ సంతోషి చిత్రం "అందాజ్ అప్నా అప్నా" లో సల్మాన్ ఖాన్ అన్నీ అమాయకంగా కామెడీ ఆఫ్ ఎర్రర్స్ టైపు లో పనులు చేస్తూ వుంటారు. ఎవరన్నా కొంచెం అయోమయం పని చేస్తే, వాళ్ళని "తూ సల్మాన్" అనటం తో మొదలెట్టి, చివరికి అబ్బాయిలు "మై సల్మాన్" లోకి దిగిపోయారు ప్రస్తుతం!

మా ఇంటి పక్కన ఉన్న బోస్టన్ పిజ్జా ఎక్స్ప్రెస్ కి వెళ్ళి వెజ్జీ సబ్ తెచ్చాము.

రాత్రి ఒంటి గంట కి రావలసిన వర్జీనియా బేచ్ రెంటల్ కార్ ఎపిసోడ్ వల్ల (కారు దొరకలేదుట) లేట్ అయ్యి తెల్లారగట్ట 4 కి వచ్చారు.

"మై సల్మాన్!" అంటూ కాలర్ ఎగరేస్తూ Just4Fun ఎంటర్ అయ్యారు.

"Go Johhny! Go! ఎమ్ ఏమ్!" అంటూ Ring (ఈయన పవన్ కళ్యాన్ అభిమాని లెండి) ఎంటర్ అయ్యారు వెనకాలే.

Boo పిల్ల సిగ్గు పడుతూ, "అయ్యో రామ!" అంటూ వెనకాలే వచ్చింది.

4 నుంచి 5 దాకా ముచ్చట్లు చెప్పుకున్నాం. Boo దద్దోజనం టూ మచ్ వుందట! గిన్నె లో ఒక్క మెతుకు కూడా వదలకుండా తినేసారుట! Just4Fun, Ring కలిసి! ఏంటీ నిజం గానే అనుకుంటున్నారా? వీళ్ళు ట్రిప్ కోసం దద్దోజనం చేసి, ఈ ఉత్సాహం లో కారు లో పెట్టడం

మర్చిపోయిందిట Boo.

Ring పులిహోర చాలా బాగుంది. అతని వంట రుచి చూడాలి అన్న ఆత్రుతతో, పొద్దున్న నాలుగు గంటలకి పులిహోర ఏంటి అని కూడా ఆలోచించకుండా తినేసాను.

అయిదు ఇంటికి కాఫీ తాగి నేను, Boo వంట మొదలెట్టాం. 9 గంటలకల్లా వొచ్చేస్తాం అని చెప్పి MM cave (MM ఇంటికి అతను పెట్టుకున్న ముద్దు పేరు) కి వెళ్ళిన మగ-gents, ముస్తాబయి, దార్లో అమ్మాయిలనో మరి మరేమన్నానో చూసుకుంటూ వచ్చేసరికి 9:40 అయింది.

రాగానే సత్తి (MM కి ఇంకో పేరు ఇది) ప్రావిడెన్స్ ఎయిర్ పోర్ట్ కి రూట్ రాసుకున్నారు.

"All set" అనుకుని అందరం కార్ ఎక్కాం. "Hum salman!", "Johhny lets go!", "ఏయ్ ఏయ్!" అంటూ మగ-gents గోల దారి పొడుగునా. Riverside వరకూ బాగానే వెళ్ళాం.ఇంతలో Just4Fun కి అనుమానం వచ్చింది, రూట్ తప్పామేమో అని!

MM ని అడిగితే "95 నార్త్ మీద 25 మైల్స్ పోతే వచ్చేస్తుంది ఎయిర్ పోర్ట్ exit" అన్నారు.

Just4Fun "సరే, 95 నార్త్ ఎట్లా పోవాలి ముందు?" అని అడిగారు.

MM "Yahoo వాడు .1, 0.5 మైల్స్ అంటూ చాలా డైరెక్షన్స్ ఇచ్చాడు, అవన్నీ వేస్ట్ అని రాసుకోలే" అన్నాడు.

కార్ లో అందరికీ MM భాషలో చెప్పాలంటే "బౌన్సర్!"

ఇంతలో Ilayaraja_Fan, tEasy ఫ్లైట్ దిగి ఫోన్ చేసారు. ఏం చెప్పాలా అని ఆలోచిస్తుంటే, Ring ఫోన్ తీసుకొని "The number you have reached is out of service for another one and half hour" అన్నాడు. వేన్ లో అందరూ పొట్ట చెక్కలయ్యేలా నవ్వుకున్నాం.

గేస్ స్టేషన్ లో రూట్ అడుగుతూ, గంట లేట్ గా వెళ్ళాం ఎయిర్ పోర్ట్ కి. అక్కడ ఎయిర్ పోర్ట్ బయట నిల్చుని వున్నారు Ilayaraja_Fan, tEasy.

మగ-gents అంతా "hum salman" అంటూ గలే మిల్నా షురూ చేసినారు. Boo పాపం బయపడి కారు పక్కన దాక్కుంది. వెంటనే షురూ చేసిండు Ilayaraja_Fan తన కటింగ్స్! "అక్కయ్యా... అత్తమ్మా...." అంటూ!

tEasy కోతి కి కొబ్బరికాయ దొరికినట్టు, కెమెరా ని వొదలకుండా, ఫొటోలు తీయటం మొదలు పెట్టాడు.

Maximus "బండ మీద పులి - బయట పిల్లి!" అందరినీ గమనిస్తూ ఉంటాడు!

తిరిగి బోస్టన్ చేరేసరికి 1:20 pm అయ్యింది. అందరికీ కడుపులో రైళ్ళు పరిగెడుతున్నట్టు ఆకలి ! మంచి భోజనం ప్రామిస్ చేసిన ఉమ కోసం వెయిటింగ్!

కాసేపటికి అద్భుతమైన, రుచికరమైన వంటల తో వచ్చారు ఉమ, ఆమె తనయుడు బాబీ.

డైటింగ్ గాలికి వదిలేసి అందరం ఒక పట్టు పట్టాం. ఒక దాన్ని మించి మరొకటి ఉన్నాయి ఆమె చేసుకొచ్చిన వంటకాలు. ఆవ పెట్టి చేసిన పులిహోర, వంకాయ కూర, రసం, టొమాటో పప్పు, జీడి పప్పు, కిస్ మిస్ దండీగా వేసి చేసిన చక్కర పొంగలి అమృతం లా ఉన్నాయి వేటికి అవే.

ఎంతో అద్భుతం గా, మా అందరి కోసం ఆప్యాయంగా చేసారు ఉమ వంటలు. చక్కర పొంగలి నోట్లో పెట్టి అమ్మ ఆప్యాయతను గుర్తుచేసారు నాకు, Boo కి.

లంచ్ చేసి Monopoly మొదలుపెట్టాం. బాబీ అందరినీ భలే ఓడించాడు.

ఇంతలో MM టీ పెట్టి తెచ్చారు. Ilayaraja_Fan టీ తీసుకుంటూ పాపం Just4Fun, Boo ల మీద పోసారు!

సాయంత్రం, డవున్ టవున్, Quincy మార్కెట్ కి వెళ్ళాం. మన MM గారు మళ్ళీ దారి తప్పించి ఊరు అంతా నడిపించారు. మళ్ళీ అందరికీ బౌన్సర్! అట్లనే దార్లో ఒకరిని అడిగి, దారి తెల్సుకుని Quincy మార్కెట్ కి వెళ్ళాం. చాలా హడావిడి గా ఉంది అక్కడ. ఒక రౌండ్ వేసి, కాఫీ తాగి ఇంటికి బయలుదేరాం .

అబ్బో! Boo, tEasy ఇద్దరూ భలే కామెడీ చేసారు! చలి లో గజ గజా వొణుకుతుంటే అందరూ, వీళ్ళు కనపడిన ప్రతి బిల్డింగ్, బోర్డూ, రైలూ, బస్సూ చివరికి పోలీస్ కార్ లకి కూడా ఫొటో లు తీశారు!

రాత్రి మళ్ళా cave కొచ్చి, తిండి తిని, tEasy, Ilayaraja_Fan ల పుట్టినరోజు చేసాం.

ఇంతలో వేసారు నాకొక బౌన్సర్!

Treasure hunt ఆడించారు నాతో. నాకు అస్సలు ఆ ఆట అర్థం కలేదు మొదట్లో. వెనకాల మగ-gents గోల తో ఇంకా అయోమయం అయిపోయింది! ఎట్లాగో అలా చివరికి treasure ని hunt చేసాను.

Aweeeeeeeeesome Gift!!

ఉమ ని వాళ్ళ ఇంటి దగ్గర దింపి బోస్టన్ తిరిగి వస్తున్నాం. మళ్ళా రూట్ మిస్! కార్ ఏమో పెద్ద బీప్ చేసి మరీ తిట్టింది. Fuel ఇంకో 10 మైళ్ళ కంటే రాదని! మళ్ళా బౌన్సర్! అట్లానే అవస్థ పడి ఇంటికి వచ్చాం.

MM cave కెళ్ళి పడుకుందాం అని ప్లాన్ వేసారు సల్మాన్స్. ఇంతలో MM మళ్ళా బౌన్సర్! "ఇంటి

తాళాలు కనిపియ్యట్లేదు" అంటూ! ఇంక డిస్కషన్ పెట్టే ఓపిక లేక అందరం మా ఇంట్లో నే కేంప్ వేశాము.

సల్మాన్స్ ఆ రోజు రాత్రి సింఫనీ చేసినారు! అబ్బో టూ మచ్ కామెడీ. పోటీలు పడి మరీ గురక పెట్టారు ఒకొక్కళ్ళూ.

పొద్దుట లేచి, ముస్తాబయ్యేసరికి ఆలశ్యం అయింది. ముందు ప్లాన్ వేసుకున్న Go-carting ప్రొగ్రామ్ కాస్తా కేన్సిల్ అయ్యింది. ఈసారి MM గంట సేపు కంప్యూటర్ ముందు కూర్చుని 0.000005 మైల్స్ కూడా మిస్ కాకుండా రాసారు, అయినా మధ్యలో రూట్ తప్పాం! అజంతా కేఫ్ కెళ్ళి కడుపు నిండా తిని ఇంటికి చేరినాం.

ఉమ కూడా వొచ్చారు. మళ్ళా ఒక రౌండ్ ముచ్చట్లు చెప్పుకున్నాం. 3:50 కి బయలుదేరాల్సిన వాళ్ళం 4 PM కి బయలుదేరాం. కారు ఎక్కాము, నేను ఇంక అవుట్! మొద్దు నిద్ర పట్టేసింది!

లేచి చూసేసరికి 5:30 PM. ఇంకా దార్లో ఉన్నాము! మళ్ళీ బౌన్సర్ నాకు.

ఫ్లైట్ 5:50 PM కి ! Just4Fun చెప్పారు, "ఈ ఫ్లైట్ గోవిందా" అని. అట్లానే అయ్యింది. 5:40 PM కి వెళ్ళాం ఎయిర్ పోర్ట్ కి. MM, Maximus వేన్, Ring కారు లో ఉన్నారు. నేను, Boo, Just4Fun, Ilayaraja_Fan లోపలికి ఉరికాము.

బయట వీళ్ళు కారు, వేన్ వేసుకుని ఎయిర్ పోర్ట్ చుట్టూ రౌండ్స్ వేస్తున్నారు. వీళ్ళ వెనకాల cop car! ఎనౌన్స్ కూడా చేసారుట, "No loitering around" అని.

సరే అని, కారు, వేన్ పార్క్ చేసి డిపార్చర్స్ కి వచ్చారు. ఇంతలో ఫ్లైట్ మిస్ అయ్యేసరికి మేము కూడా వెనక్కి వచ్చాం.

Just4Fun, Boo, Ring కి మర్నాడు పొద్దుట వరకూ ఉండాలనిపించింది, కానీ మళ్ళా ట్రాఫిక్ అని బయపడి వెళ్ళిపోదాం అనుకున్నారు. గేరేజ్ లోకెళ్ళి కార్ తీసి మేము బయటికి వచ్చాం. వేన్ రావట్లేదు! ఇంతలో Ilayaraja_Fan ఫోన్!

మళ్ళా బౌన్సర్! పార్కింగ్ టికెట్ పడేసారు MM!

వాడు వేన్ ని బయటికి పోనివ్వలే! వెనకాల వున్న కార్లు కూడా బ్లాక్ అయిపోయాయి! వేన్ అంతా వెతికారు. టికెట్ డ్రైవర్ సీట్ కిందే ఉందిట.

కాఫీ తాగి, వర్జీనియా బేచ్ కి ఫేర్ వెల్ చెప్పి మేము బోస్టన్ బయలుదేరాము. MM cave లో టీ తాగి, Scicilias లో స్టఫ్డ్ పిజ్జా తిని మళ్ళా మా ఇంటికి చేరాము.

ఇంతలో దారిలో వున్న Just4Fun సిక్ అయ్యారు అని తెలిసింది. 3:30 am వరకూ ముచ్చట్లు చెప్పుకుని Ilayaraja_Fan, tEasy, Maximus, MM బయలుదేరారు. నేను తలుపేసి బెడ్ మీద

ఫ్లాట్.

అంతే, మధ్యాహ్నం 1 pm కి మెళకువ వచ్చింది!

అదండీ మా మరపురాని బోస్టన్ మీట్ కధ!

* * * End * * *

---

మీ సూచనలూ, సలహాలూ రచయిత్రి సుమన గరికిపాటి కి తెలియజేయండి.